తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
12 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :

# వేములవాడలో 78.6 శాతం పోలింగ్



## ఓటు హక్కు వినియోగించుకున్న 32131 మంది ఓటర్లు

## అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్స్ లో భద్రం..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (జనంసాక్షి):**
వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన 113 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు బ్యాలెట్ బాక్స్ లో భద్రం చేశారు.బుధవారం జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. మున్సిపల్ పరిధిలో 40,877 మంది ఓటర్లు ఉండగా పురుషులు 19,580 కాగా మహిళ ఓటర్లు 21279,ఇతరులు 18 మంది వున్నారు.

**వార్డుల వారిగా నమోదైన పోలింగ్ శాతం వివరాలు..**
ఒకటవ వార్డులో 1507 ఓటర్లు ఉండగా 1217 మంది ఓటు వేయగా 80.756 శాతం, రెండవ వార్డులో1242 ఓటర్లు ఉండగా 1019 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 82.045 శాతం పోలింగ్ నమోదైంది. 3 వార్డులో 1267 ఓటర్లలో 1099 మంది ఓట్లు వేయగా 86.74 శాతం,4 వార్డులో 1106 ఓటర్లలో 921 మంది ఓట్లు వేయగా 83.27 శాతం, 5 వార్డులో 1696 ఓటర్లలో 1372 మంది ఓట్లు వేయగా 80.896 శాతం, 6 వార్డులో 1448 ఓటర్లలో 1142 మంది ఓట్లు వేయగా 78.867 శాతం, 7 వార్డులో 1357 ఓటర్లలో 1167 మంది ఓట్లు వేయగా 85.999 శాతం, 8 వార్డులో 1565 మంది ఓటర్లలో 1232 మంది ఓట్లు వేయగా 78.722 శాతం, 9 వార్డులో 1511 మంది ఓటర్లలో 1205 మంది ఓట్లు వేయగా 79.749 శాతం, 10 వార్డులో 1300 మంది ఓటర్లలో 1053 మంది ఓట్లు వేయగా 81 శాతం, 11వార్డులో 1772 మంది ఓటర్లలో 1225 మంది ఓట్లు వేయగా 71.953 శాతం, 12 వార్డులో 1654 మంది ఓటర్లు ఉండగా 1202 మంది ఓట్లు వేయగా 72.672 శాతం, 13 వార్డులో 1634 మంది ఓటర్లు ఉండగా 1332 మంది ఓట్లు వేయగా 80.906 శాతం, 14 వార్డులో 1524 మంది ఓటర్లలో 1216 మంది ఓట్లు వేయగా 79.79 శాతం,15 వార్డులో 1598 మంది ఓటరల్లో 1238 మంది ఓట్లు వేయగా 77.472 శాతం,16 వార్డులో 1347 ఓటర్లలో 1002 మంది ఓట్లు వేయగా 74.388 శాతం, 17 వార్డులో 1673 ఓటర్లలో 1273 మంది ఓట్లు వేయగా 76.091 శాతం, 18 వార్డులో 1372 మంది ఓటర్లలో 1084 మంది ఓట్లు వేయగా 79.009 శాతం, 19 వార్డులో 1278 మంది ఓటర్లలో 1037 మంది ఓట్లు వేయగా 81.142 శాతం,20 వార్డులో 1629 మంది ఓటర్లలో 1238 మంది ఓట్లు వేయగా 75.998 శాతం, 21 వార్డులో 1351 మంది ఓటర్లలో 1090 మంది ఓట్లు వేయగా 80.681 శాతం, 22 వార్డులో 1466 మంది ఓటర్లలో 1056 మంది ఓట్లు వేయగా 72.033 శాతం,23 వార్డులో 1343 మంది ఓటర్లలో 997 మంది ఓట్లు వేయగా 74.237 శాతం, 24 వార్డులో 1509 మంది ఓటర్లలో 1114 మంది ఓట్లు వేయగా 73.824 శాతం, 25 వార్డులో 1553 మంది ఓటర్లలో 1196 మంది ఓట్లు వేయగా 77.012 శాతం, 26 వార్డులో 1297 మంది ఓటరల్లో 990 మంది ఓట్లు వేయగా 76.33 శాతం, 27 వార్డులో 1492 మంది ఓటర్లలో 1112 మంది ఓట్లు వేయగా 74.531 శాతం, 28 వార్డులో 1386 మంది ఓటరల్లో 1012 మంది ఓట్లు వేయగా 73.016 శాతంగా నమోదు అయింది.

## బోరు బావికి భూమి పూజ



**మల్లాపూర్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి)**
ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నిధుల ద్వారా బుధవారము దుబ్బగట్టు స్మశాన వాటిక వద్ద బోర్ వేయడం కోసం భూమి పూజ చేసి బోరుబావి కి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి,వార్డు సభ్యులు కొంపెల్లి రాకేష్,ముత్యాల గంగరాజం,ముష్కరి రమేష్, ఎం.డీ షబ్బీర్, భుక్యా శేఖర్, ,మొరపు గంగా రాజం,ఎనుగంటి కోరుట్ల నరేష్ అల్లె చంద్రయ్య,కదుర్క రాజేందర్,నల్ల రాజేశ్వర్,పెద్దిరెడ్డి లక్ష్మణ్, మకిలి రాకేష్, ఉయ్యాల లక్ష్మణ్, ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఈడి స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు!!



**ఎలిగేడు,ఫిబ్రవరి 11(జనంసాక్షి) :**
మహాశివరాత్రి సందర్భంగా పురస్కరించుకొని ఎలిగేడు మండలం రాముని పల్లి నాగ లింగేశ్వర స్వామి దేవాలయంలో సర్పంచ్ సిద్ది తిరుపతి యాదవ్, ఉప సర్పంచ్ పాలక మండలి సభ్యులు కలిసి ఎల్ఈడి స్ట్రీట్ లైట్స్ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిద్ది తిరుపతి యాదవ్ మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలో భాగంగా ఎల్ఈడి స్ట్రీట్ లైట్స్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# ప్రశాంతంగా ముగిసిన 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు

**పెద్దపల్లి,ఫిబ్రవరి 11(జనంసాక్షి) :**
పెద్దపల్లి మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికల్లో భాగంగా బుధవారం పట్టణంలోని 36 వార్డుల్లో వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన ఎన్నికలు ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో, గట్టి బందోబస్తు మధ్య ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు సాయంత్రం5 గంటల వరకు కొనసాగాయి.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల ప్రకారం పెద్దపల్లి మున్సిపల్ మిషనరీ, ఎన్నికల అధికారి ఆకుల వెంకటేష్ నేతృత్వంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, సిఐ కె ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ బి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు మొబైల్ టీములు ప్రతి వార్డులలో తిరుగుతూ ఎన్నికలు సజావుగా సాగే విధంగా పర్యవేక్షించారు.పెద్దపల్లి పట్టణంలోని ప్రజలు నిశాంతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాయంత్రం 4 గంటల వరకు 64.5. శాతం నమోదు అయ్యాయి. 5 గంటల వరకు కొనసాగిన ప్రక్రియ అధికారులు ముగించుకొని డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్ కి చేరుకున్న ఎన్నికల సిబ్బంది.

# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు

## ❍ ఎన్నికల సరళిని పరిశీలించిన ఎసిపి గజ్జి కృష్ణ



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 11(జనంసాక్షి) :**
మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగాయి అధికారులు అన్ని రకాల సౌకర్యాలను కల్పించి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపట్టారు.ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఎన్నికలు ఉదయం కాస్త మందకొడిగా సాగిన అనంతరం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపడంతో మధ్యాహ్నం వరకు కాస్త మెరుగుపడింది ఐదు గంటల వరకు ఒకరు ఒకరు గా మున్సిపల్ లోని 15 వార్డుల ప్రజలు 30 పోలింగ్ కేంద్రాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మున్సిపల్ లో మొత్తం ఓటర్లు 16824 మంది ఉండగా పురుషులు 6692, స్త్రీలు 7023, ట్రాంజెండర్ 1 మొత్తం పోలైన ఓట్లు 13716 కాగా 81.52 శాతం పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు పోలీసులు చేపట్టారు. పోలింగ్ కేంద్రాలను పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ స్వయంగా పరిశీలించి ఎలాంటి అల్లర్లకు తాగకుండా ప్రశాంతంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు పోలీసులు విధులు నిర్వహించారు.

**దివ్యాంగులకు సేవలందించిన సిబ్బంది**
ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన వృద్ధులు దివ్యాంగులకు మున్సిపల్ సిబ్బంది సేవలు అందించి తమ ఓటు హక్కును వినియోగించు కునేలా సహకరించారు. పలువురు వృద్ధులు దివ్యాంగులకు స్వయంగా వీల్ చైర్ లలో కేంద్రాలకు తరలించి ఓటు వేసేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి రమేష్ తో పాటు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్దే లక్ష్యంగా...అల్లిపూర్ గ్రామ సభ

## సర్పంచ్ ఎంభారి గౌతమి వెంకటేష్



**జనం సాక్షి రాయికల్:**రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో బుధవారం రోజున గ్రామ సర్పంచి ఎంబారి గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్ గురులింగం మఠం వినయ్, పంచాయతీ కార్యదర్శి శేఖర్, గ్రామ వార్డు సభ్యులు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల, పరిష్కారమే లక్ష్యంగా ఈ సభను నిర్వహించగా, గ్రామానికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ,త్రాగునీరు సరఫరా, వీధి దీపాలు సంరక్షణ, డ్రైనేజ్ సమస్యలు, తదితర అంశాలపై గ్రామస్తులు తమ సమస్యలను, సూచనలను సభలో వెల్లడించారు. గ్రామస్తులు అభిప్రాయాలను సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు శ్రద్ధగా విని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌతమి వెంకటేష్, మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న సమస్యలను గురించి దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నుంచి అందుతున్న నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు. గ్రామ సభలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలకు గ్రామ ప్రజలు,వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శేఖర్, మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ మండల కోఆప్షన్ మెంబర్ మోఖిద్, మాజీ ఉపసర్పంచి సాగర్ రావు, కారాబార్ రాజేందర్, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్స్, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11(జనంసాక్షి)**మున్సిపల్ ఎన్నికల క్రమంలో వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటుచేసిన మోడల్ పోలింగ్ కేంద్రంను బుధవారం ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను, ఓటింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, వేములవాడలోని సినారె కళామందిరంలో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు.అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం గాంధీ నగర్ లోని గ్రీన్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు.ఆమె వెంట ఆర్డీవో రాధాభాయ్, మున్సిపల్ కమిషనరు సంపత్ కుమార్,తహసీల్దార్ జయంత్ కుమార్,టీపీఓ అన్సార్ పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్,ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిది ఫిబ్రవరి 11 (జనం సాక్షి)**కామారెడ్డి మున్సిపాలిటీ లోని వార్డు నెంబర్ 18 లిమ్రా గార్డెన్ సమీపం లో గల ప్రైమరీ స్కూల్ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం పోలింగ్ స్టేషన్ నెంబర్.55 పోలింగ్ కేంద్రములో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నిర్భయంగా ఓటు వేయాలని స్థానిక సుపరిపాలనలో భాగస్వాములు కావాలని అన్నారు. ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం ఉందన్నారు. అన్ని పోలీస్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. దివ్యాంగులు, వృద్ధుల సౌకర్యార్థం ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ర్యాంప్స్ నిర్మించడమే కాక వీల్ చైర్స్ ను అందుబాటులో ఉంచామన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 17 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.



# ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ



**ముస్తాబాద్ ఫిబ్రవరి 11 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం ఛీకొడు గ్రామంలో ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన ఉజ్వల పథకంలో భాగంగా చీకొడు గ్రామంలో బాధ నరేష్ చికోడు గ్రామ ఐదో వార్డ్ మెంబర్ గారి ఆధ్వర్యంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బాద నరేష్ మాట్లాడుతూ చికోడు గ్రామంలో 22 గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది, గ్రామంలో రేషన్ కార్డు ఉండి గ్యాస్ సిలిండర్ లేని వారు ఎవరైనా ఉంటే అర్హులైనటువంటి అందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం ద్వారా వారికి అందే విధంగా చూస్తామని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ తీసుకెళ్లి రాబోవు రోజుల్లో తెలంగాణ గడ్డమీద కాషాయజెండఇరవేస్తామనివారిసందర్భంగాపేర్కొన్నారు,కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చీకొడు గ్రామ సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు , చికోడు గ్రామ ప్రజల తరఫున ఈ సందర్భంగా వారు నరేంద్ర మోడీ గారికి ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిరిసిల్ల అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి , చికోడు ఊరడి రాజు యాదవ్, పిట్ల ఎల్లం బిజెపి సీనియర్ నాయకులు చర్లపల్లి సుధాకర్ రెడ్డి చికోడు తొమ్మిదవ వార్డ్ మెంబర్ గున్నాల వెంకట్ స్వామి గౌడ్ బీజేవైఎం నాయకులు, గున్నల సాయి గౌడ్ పుట్ట అమర్ బోయలింగం, మాజీ ఎంపీటీసీ సభ్యులు కొప్పు లక్ష్మణ్ అన్న , కరెడ్ల సంజీవరెడ్డి, గ్యాస్ లబ్ధిదారులు ఓనా జీపేట గీత, బొమ్మెన కొత్తకొండ అనూష , శిరీష, రజిత, దివ్య, సౌమ్య, సౌందర్య ,కొప్పు కవిత ,పడిగా నందిని, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

# సామాన్యుడిలా క్యూలైన్‌లో నిలబడి ఓటు వేసిన షబ్బీర్ అలీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో కామారెడ్డి పట్టణం రాజకీయ కోలాహలంతో నిండిపోయింది.బుధవారం జరుగుతున్న ఈ పోలింగ్ ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తన ఓటు హక్కును వినియోగించుకొని పౌర బాధ్యతను చాటుకున్నారు.ఉదయాన్నే పట్టణంలోని వార్డు నెంబర్ 49, పోలింగ్ స్టేషన్ నెంబర్ 151గంజ్ స్కూల్ కు చేరుకున్న షబ్బీర్ అలీ, ఎటువంటి హంగూ ఆర్భాటం లేకుండా ఒక సాధారణ పౌరునిలా క్యూలైన్‌లో నిలబడ్డారు. తన వంతు వచ్చే వరకు వేచి చూసి ఓటు వేయడం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలిచారు.?ఓటు వేసిన అనంతరం షబ్బీర్ అలీ మీడియాతో మాట్లాడుతూ ?ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధం. పట్టణ ప్రగతిని కాంక్షించే వారు ప్రతి ఒక్కరూ తమ ఓటును బాధ్యతగా వేయాలి.?కామారెడ్డి పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఓటర్లు తమ తీర్పును ఇవ్వాలని, స్థానిక పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.?చైతన్యవంతమైన పౌరులు సెలవు దినంగా భావించకుండా, ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు శాతం పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి తెలిపారు. మంథని, రామగిరి, గోదావరిఖని టూ టౌన్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పోలింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు డీసీపీ వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది విధులు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలపై డీసీపీ అధికారులతో సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని డీసీపీ పిలుపునిచ్చారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచిం చారు. పోలింగ్, బ్యాలెట్ బాక్స్ స్ట్రాంగ్ రూమ్ చేరే వరకు ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భద్రతా చర్యలు కొనసాగుతాయని, శాంతియుత ఎన్నికల నిర్వహణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని డీసీపీ స్పష్టం చేశారు. డీసీపీ వెంట గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ ఐ లు ఉన్నారు.



# అధికార పార్టీ అభ్యర్థిని రోడ్డుపై బైటయింపు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11(జనంసాక్షి)**వేములవాడలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్న సమయంలో పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించారు.12వ వార్డు అధికార పార్టీ అభ్యర్థి రామతీర్థపు కృష్ణవేణి ని పోలింగ్ కేంద్రంలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆమె రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఇతర పార్టీ అభ్యర్థులకు ఒక న్యాయం తనకు మరో న్యాయమా అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.గత ఎన్నికల్లో కూడా తను పోటీ చేశానని,అప్పుడు లేని రూల్స్ ఇప్పుడు ఎందుకన్నారు. అందరికీ ఒకే న్యాయం ఉండాలని ఆమె డిమాండ్ చేశారు.

## ప్రాణ వాయువుతో వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధురాలు



హుజూరాబాద్, ఫిబ్రవరి 11 (జనం సాక్షి ) : అనారోగ్యం బాధిస్తున్నా ప్రాణం కడబొట్టున ఉన్నా.. ప్రజాస్వామ్య పండుగలో పాల్గొనడమే తన ప్రథమ కర్తవ్యమని చాటింది ఓ వృద్ధురాలు. ఆక్సిజన్ సిలిండర్ సాయంతో అంబులెన్స్లో వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకుని అందరికీ ఆదర్శంగా నిలిచింది. వివరాల్లోకి వెళ్తే.. హుజూరాబాద్ పట్టణంలోని 21వ వార్డుకు చెందిన అయిత యశోద (80) గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ప్రస్తుతం ఆమె తన ఇంటి వద్ద అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు .బుధవారం హుజూరాబాద్ లో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో తన ఓటును వదులుకోవడం ఇష్టం లేక ఆమె పట్టుబట్టారు. దీంతో కుటుంబ సభ్యులు అంబులెన్స్ ను ఏర్పాటు చేసి ఆక్సిజన్ సిలిండర్ సాయంతో ఆమెను హుజూరాబాద్లోని 41వ పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చారు. ముక్కుకు ప్రాణవాయువు గొట్టాలు ఉన్నప్పటికీ, ఏమాత్రం తడబడకుండా పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి ఆమె తన ఓటు వేశారు.

**ప్రశంసల జల్లు..**

వృద్ధాప్యం, అనారోగ్యం వెంటాడుతున్న ఆమె చూపిన ఈ పట్టుదలను చూసి పోలింగ్ కేంద్రం వద్ద ఉన్న అధికారులు, ఓటర్లు ఆశ్చర్యపోయారు. "ఓటు వేయడానికి యువతే బద్ధకిస్తున్న ఈ రోజుల్లో, యశోదమ్మ చూపిన ఉత్సాహం అందరికీ కళ్లు తెరిపించేలా ఉంది" అని అక్కడి వారు ప్రశంసించారు. ఓటు వేసిన అనంతరం ఆమెను అంబులెన్స్ లో ఇంటికి తరలించారు.

## సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ పై ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన



ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 11, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలోని బండలింగంపల్లి గ్రామంలో ది రాజేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ పై అవగాహన కల్పించారు. జండుబాం, షాంపూ, సర్ఫ్, ఫినాయిల్, సోప్ ఆయిల్, వాజిలిన్ తయారీ విధానాన్ని మహిళలు ఎలా తయారు చేయాలో శిక్షణ ఇచ్చారు. మహిళలు స్వయంగా ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు అని రాజేష్ ఫౌండేషన్ నిర్వాహకులు కుమ్మరి రాజేష్ మహిళలకు సూచించారు. మహిళలు స్వయంగా ప్రతిరోజు వాడుకునే వాటిని తయారు చేసుకుని స్వయం ఉపాధి పొందవచ్చునని మహిళలకు అవగాహన కల్పించారు. సేవ భారత్ కోఆర్డినేటర్ రాజచంద్ర పాల్గొని మహిళలకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేష్ ఫౌండేషన్ చైర్మన్ కుమ్మరి రాజేష్, ఆర్గనైజర్లు కుమ్మరి పవిత్ర, బత్తుల శార, కులేరి మౌనికలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే

**మెజారిటీ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**చొప్పదండిలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే**



చొప్పదండి, ఫిబ్రవరి 11( జనం సాక్షి):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వ ర్యంలో తెలంగాణ రాష్ట్రంలో మెజారిటీ మున్సిపాలిటీలో విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం చొప్పదండి పట్టణంలోని 10వ వార్డులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చొప్పదండి మున్సిపాలిటీని అధిక మెజారిటీతో కైవసం చేసుకో బోతున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని జోష్యం చెప్పారు. చొప్పదండి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ బిజెపి పార్టీలు కుమ్మక్కై పనిచేస్తున్నా యని విమర్శించారు. ప్రజలు ఆ పార్టీలను నమ్మే పరిస్థితి లేదని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్న నమ్మకంతో ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో కార్పొరేషన్లు, మున్సిపా లిటీలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని పేర్కొన్నారు.

## మిషన్ భగీరథ అధికారులతో సమావేశం సర్పంచి రఘు



ముస్తాబాద్ ఫిబ్రవరి 11 (జనం సాక్షి)ముస్తాబాద్ మండలం గన్నెవారిపల్లె గ్రామ సర్పంచి రేసుగు ఆధ్వర్యంలో మిషన్ భగీరథ అధికారులతో గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో సర్పంచి రేసు రఘు మాట్లాడుతూ గ్రామంలో ముందస్తుగా మిషన్ భగీరథ వాటర్ గ్రామ ప్రజలకు ఏ విధంగా అందించాలో అధికారులు తెలుపాలన్నారు. మా గ్రామం ఎత్తుపై ఉంది బోరు బావులు గానీ అవి పని చేయి మిషన్ భగీరథ ద్వారానే రెండు నెలలు అయినంత వరకు నీళ్లు అందించాలని అధికారులను కోరిన సర్పంచ్ ఈ కార్యక్రమంలో మండల మిషన్ భగీరథ ఏఈ దివ్య, ఎంపీఓ వహీద్, పంచాయతీ కార్యదర్శి ఉపసర్పంచ్, వాడు సభ్యులు గ్రామస్తులు సిబ్బంది పాల్గొన్నారు

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో క్లీన్ స్వీప్ చేస్తాం



మంథని, (జనంసాక్షి) : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం మంథని నుండి హైదరాబాద్ వెళ్తున్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆగి అక్కడ ఉన్న ప్రజలను ఆప్యాయంగా పలకరించడంతో పాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని మున్సిపాలిటీలతో పాటు కరీంనగర్, రామగుండం కార్పొరేషన్ల పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడంతో పాటు.. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీని పట్టణ ప్రజలు సైతం తమ ఓటు ద్వారా ఆశీర్వాదాలు అందిస్తారని, రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక మున్సిపల్ చైర్మన్ లను కార్పొరేషన్ చైర్మన్ లను వైస్ చైర్మన్ లను దక్కించుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## కోటి తలంబ్రాలు ' గోటితో '



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం లోని శివాలయంలో కోటి తలంబ్రాలు గోటితో తీయడం బుధవారం మహిళలు ప్రారంభించారు. భద్రాచలంలో శ్రీరామనవమి తలంబ్రాల్లో భాగంగా శ్రీ భక్త రామదాసు భక్తమండలి భూపాలపల్లి జిల్లా చల్పూర్ గ్రామం నుండి కమాన్ పూర్ కు వరి ధాన్యాన్ని చిన్న పొకెట్లలో తీసుకువచ్చారు. దీంతో మండల కేంద్రంలోని శివాలయంలో ఆయా వద్ద గింజలను గోటితో తీస్తూ కోటి తలంబ్రాలుగా మార్చేందుకు రామ నామాన్ని జపిస్తూ మహిళలు వద్ద ను గోటితో బియ్యాన్ని తీశారు. ఆయా బియ్యాన్ని భద్రాచలంలోని శ్రీ రామచంద్ర స్వామి ఆలయంలో తలంబ్రాలుగా వాడతారు. దీంతో కోటి తలంబ్రాలు గోటితో కార్యక్రమం లో కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

## కేటీఆర్ గారికి అద్దంకి దయాకర్ క్షేమాపణ చెప్పాలి

ముస్తాబాద్ ఫిబ్రవరి 11 (జనం సాక్షి) ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన పట్టణ మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మెట రాజు, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కేటీఆర్ గారిపై అహంకారపూరితంగా అనుచిత వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ. వెంటనే కేటీఆర్ గారికి క్షేమాపణలు చెప్పాలని, తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసి సాధించుకున్న రాష్ట్రంలో ఐటి మంత్రిగా దేశంలోనే పేరుగాంచిన గొప్ప నాయకుడని వారిపై అసభ్యంగా మాట్లాడటం సరికాదని అన్నారు.దయాకర్ దళిత సమాజం నుండి ఎమ్మెల్సీగా ఉండి గతంలో కేసీఆర్ ఇచ్చిన దళిత బంధును కాంగ్రెస్ ప్రభుత్వం బంధు చేస్తే ఒక్కనాడు కూడా నరువిప్పలేదని, అలాగే దళిత సమాజం అభివృద్ధి కొరకుగాని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి గురించిగాని నిధులు కావాలని అడగని నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ముక్క మల్లయ్య, యండి. జహంగీర్, సుంచు కృష్ణ, శీలం వెంకటేష్, తలారి గొండయ్య, నర్సయ్య, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధ ఓటర్లతో మాట్లాడిన పెద్దపల్లి డీసీపీ, గోదావరిఖని ఏసీపీ పోలింగ్ కేంద్రం వద్ద మానవీయ దృశ్యం



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ బాలుర హై స్కూల్, గురుకుల హై స్కూల్ మంథని, పోలింగ్ కేంద్రానికి ఓటు వేయడానికి వచ్చిన వృద్ధురాల్లతో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ వృద్ధురాల్లని ని ఆప్యాయంగా పలకరించి ఓటు వేసేవా, పోలింగ్ కేంద్రంలోకి వెళ్ళడానికి పోలీస్ వారు సహాయం చేశారా, ఆరోగ్య పరిస్థితి బాగు ఉదా అని మానవత్వంతో అడిగి తెలుసు కొన్నారు. పోలీసులు ఎప్పుడూ ప్రజలకు సహాయంగా ఉంటారని, ప్రజలందరూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని డీసీపీ రామ్ రెడ్డి సూచించారు.

## మల్లారెడ్డి హాస్పిటల్ వారి ఉచిత మెగా క్యాంప్



సదా శివనగర్ ఫిబ్రవరి 11 (జనం సాక్షి) మండలంలోని తుక్కు జి వాడి వారు ఉచిత మెగా క్యాంప్ నిర్వహించినారు. సుమారుగా 200 మం దికి షేక్ అప్ చేయించు కోవడం జరిగింది .వివిధ జబ్బులు ఉన్నవారు చూయించుకోవడం జరిగింది. దీనిలో 34 మంది వివిధ రకాల సర్జరీ అవసరపడి వాళ్లను సోమవారం రోజు తీసుకెళ్తామని చెప్పడం జరిగింది. ఇందులో సర్పంచ్ దొడ్ల సంగారావు, ఉప సర్పంచ చెరిపోతుల రాజయ్య మీద వార్డ్ నెంబర్ గ్రామ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## లయన్స్ క్లబ్ సేవలే ప్రధాన లక్ష్యం

**పిట్లం లయన్స్ క్లబ్ అధ్యక్షులు నారాయణ**

పిట్లం ఫిబ్రవరి 11(జనం సాక్షి)పిట్లం మండల పరిధిలోని తిమ్మానగర్ గ్రామంలో 2 అంగన్వాడి కేంద్రాలకు కుర్చీలు అందజేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మానగర్ గ్రామంలో రెండు అంగన్వాడి కేంద్రాలలో కుర్చీలు లేనట్టు మాకు సమాచారం అందడంతో అక్కడి అంగన్వాడీ కేంద్రాలకు కుర్చీలు అందజేశారు. ఇలాంటి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ముందంజలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్ , లయన్స్ క్లబ్ కార్యదర్శి అఖిల్ సాయి బాలు, కోశాధికారి మారుతి రెడ్డి, డిస్ట్రిక్ట్ కిషన్, అశోక్ గౌడ్, అంగన్వాడీ టీచర్స్ గంగమణి, బాలమణి తదితరులు పాల్గొన్నారు

# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు



**చందుర్తి ( జనం సాక్షి ):** పదేళ్లుగా పెంచుతున్న చెట్లను గ్రామపంచాయతీ సిబ్బంది అర్ధాంతరంగా నరికివేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా ఉపాధి పథకం ద్వారా పది సంవత్సరాల క్రితం మొక్కలు నాటారు . వాటి సంరక్షణకు నీటి తడుపులు, కంచె పెట్టడానికి లక్షలాది రూపాయలు ఖర్చుచేశారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు రోడ్డుకు పందిరి వేసినట్లు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. గతంలో కొందరు దుకాణదారులు తమ దుకాణాలు ప్రజలకు కనబడక గిరాకీ రావడం లేదని కొన్ని చెట్లు నరికి వేయగా , విద్యుత్ తీగలకు చెట్టు కొమ్మలు అడ్డంగా ఉండి విద్యుత్ సరఫరాకు అంతరాయం అవుతుందని కొన్ని చెట్లను నరికేశారు. దీనితో పాటు బుధవారం రోడ్డు ప్రక్కన ఏపుగా పెరిగిన పదుల సంఖ్యలో చెట్లను ఎలక్ట్రానిక్ పరికరాల సహాయంతో నరికేయగా రోడ్డుపై చెట్టు పడి గంటకు పైగా ట్రాఫిక్ ఏర్పడి ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డట్లు వాహనదారులు తెలిపారు. ప్రభుత్వ నిధులతో విద్యుత్ స్తంభాల కింద,రోడ్డు ప్రక్కన మొక్కలు పెంచడం ఎందుకు, వాటిని నరికివేయడం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ను వివరణ కోరగా తాను సిబ్బందికి రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టు కొమ్మలను తీసివేయమని మాత్రమే చెప్పారని తాను సెలవులో ఉండటం వల్ల పూర్తిగా చెట్లను నరికేసిన విషయం తెలియదన్నారు.

# ఘనంగా పుట్ట శైలజ జన్మదిన వేడుకలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ పుట్ట శైలజ జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. మంథని పట్టణం లోని రాజగృహలో మంథని మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ పుట్ట శైలజ జన్మదిన వేడుకల సందర్బంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ – శైలజ దంపతులను గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరంకేక్ కట్ చేసి స్వీట్లు అందజేశారు. ఈ సందర్బంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజకు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన కార్పొరేషన్ ఎన్నికలు

## 17వ డివిజన్‌లో బీఆర్ఎస్, బీజేపీ ఆందోళన



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** రామగుండం కార్పోరేషన్ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. కాలనిలోని 14,15, 16,17 ,18,19,20 డివిజన్‌లు ఉండగా, 17వ డివిజన్ మినహా అన్ని డివిజన్‌లలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. 17వ డివిజన్‌లో ఎన్నికలు అధికారులు, పోలీసులు కాంగ్రెస్ పార్టీకి వ్యవహరించారని బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు ఆందోళన చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఉదయం నుండి మందకొడిగా జరిగిన పోలింగు సాయంత్రం వరకు అన్ని డివిజన్‌లలో 50శాతంకు పైగా పోలింగు జరిగింది. వికాలాంగులు, వృద్దులు ప్రజలు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. ఆయా పోలింగు కేంద్రాల వద్ద గోదారిఖని టూటౌన్ సీఐ ఎన్. ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. డివిజన్‌ల వారీగా పోలైన ఓట్లు 14వ డివిజన్‌లో 3062 ఓట్లకుగాను 1973 ఓట్లు 54.1శాతం, 15వ డివిజన్‌లో 3004ఓట్లకుగాను 1717 ఓట్లు, 57శాతం, 16వ డివిజన్‌లో 3080ఓట్లకుగాను 1530ఓట్లు 50శాతం, 17వ డివిజన్‌లో 3705ఓట్లకుగాను 1869 ఓట్లు 50శాతం, 18వ డివిజన్‌లో 2763ఓట్లకుగాను, 1652 ఓట్లు 60శాతం, 19వ డివిజన్‌లో 2547ఓట్లకుగాను 1788ఓట్లు 67శాతం, 20వ డివిజన్‌లో 3439ఓట్లకుగాను 2353 ఓట్లు 67శాతం అయింది.

# మంథని మున్సిపల్ లో 76.76 శాతం పోలింగ్ నమోదు

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ ఎన్నికల్లో 76. 76 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలియజేశారు. మంథని మున్సిపల్ పరిధిలో 13 వార్డులకు గాను మొత్తం 14, 402 ఓట్లు ఉండగా 11,056 పోలయ్యాయి. ఇందులో 5393 మంది మగవారు 5663 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి గోదావరిఖని ఏసిపి మడత రమేష్ నేతృత్వంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంథని మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.

# సార్వత్రిక సమ్మెలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ పాల్గొనదు




**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** సార్వత్రిక సమ్మెలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ పాల్గొనదని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ యాదగిరి సత్తయ్య తెలిపారు. బుధవారం ఆర్జీ–3 ఏరియా ఓసీపీ–1 ప్రాజెక్టులో ఏర్పాటు చేసిన గేట్ మీటింగులో ఆయన పాల్గొని మాట్లాడారు. రేపు తలపెట్టిన సార్వత్రిక సమ్మె వామపక్ష కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు జరపతలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక, రాజకీయ ప్రేరేపిత సమ్మెలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ పాల్గొనదని తెలిపారు. భారతదేశంలో బూజు పట్టిన చట్టాలను ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య దేశంలో సుమారు 40 కోట్ల సంఘటిత అసంఘటిత క్షేత్రంలో పనిచేయుచున్న కార్మికులకు వర్తించే విధంగా చారిత్రాత్మకమైన చట్టాలను, కొన్ని రాజకీయ పార్టీలు, అనుబంధంగా ఉన్న కార్మిక సంఘాలు రాజకీయ ప్రేరేపిత విచ్ఛిన్నకర సమ్మె చేయడం పరిశ్రమల ప్రగతి,పరిశ్రమల పరిరక్షణ, దేశ అభివృద్ధి కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్న రాజకీయ పార్టీలు అనుబంధ సంఘాల నాయకులు దుష్ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. గతంలో చట్టాలు దేశంలో 7 కోట్ల సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకే వర్తించేటివని గుర్తు చేసినారు. 300మంది వరకు కార్మికులు ఉన్న కంపెనీలు, ప్రభుత్వం అనుమతి లేకుండానే ఉద్యోగులను తొలగించవచ్చు లేదా కంపెనీని మూసి వేయవచ్చు (ఇంతకు ముందు ఈ పరిమితి 100 మందిగా ఉండేది) దీనివల్ల ఉద్యోగ భద్రత తగ్గుతుందనేది ప్రధాన ఆరోపణ ఉన్నదని సమ్మె నిబంధనలు: కార్మికులు సమ్మెకు వెళ్లాలంటే 14 రోజుల ముందుగానే నోటీసు ఇవ్వాలన్నారు. తెలంగాణ పవర్ కోఆర్డినేషన్ కమిటీ ఎలక్ట్రిసిటీ సంస్థల ద్వారా సింగరేణి రావలసిన సుమారు రూ.51,149 కోట్లు యుద్ధ ప్రతిపాదికన చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. సింగరేణి సంస్థ నిత్యం ఆర్థిక లావాదేవీలు, నిర్వహణకే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆర్థిక సంక్షోభం కారణంగా కొత్త డంపర్లు డోజర్లు హోలర్లు తదితర ఆధునిక యంత్రాలను కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సమావేశంలో పొన్నమనేని వేణుగోపాలరావు, రౌతు రమేష్, గట్టు శ్రీనివాస్, అబ్బోజి శివాజీ, యాదగిరి నరేష్, సల్ల వేణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దే లక్ష్యంగా... అల్లిపూర్ గ్రామ సభ

## సర్పంచ్ ఎంభారి గౌతమి వెంకటేష్



**జనం సాక్షి రాయికల్:**రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో బుధవారం రోజున గ్రామ సర్పంచి ఎంబారి గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్ గురులింగం మఠం వినయ్, పంచాయతీ కార్యదర్శి శేఖర్, గ్రామ వార్డు సభ్యులు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల, పరిష్కారమే లక్ష్యంగా ఈ సభను నిర్వహించగా, గ్రామానికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు.గ్రామంలో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ,త్రాగునీరు సరఫరా, వీధి దీపాలు సంరక్షణ, డ్రైనేజ్ సమస్యలు, తదితర అంశాలపై గ్రామస్తులు తమ సమస్యలను, సూచనలను సభలో వెల్లడించారు. గ్రామస్తులు అభిప్రాయాలను సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు శ్రద్ధగా విని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌతమి వెంకటేష్, మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న సమస్యలను గురించి దశల వారీగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు .గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నుంచి అందుతున్న నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు.గ్రామ సభలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలకు గ్రామ ప్రజలు,వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శేఖర్, మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ మోఖిద్, మాజీ ఉపసర్పంచి సాగర్ రావు, కారాబార్ రాజేందర్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్స్, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు గ్రామ యువత పాల్గొన్నారు.

# అనునిత్యం సేవ చేసేవారినే ఎన్నుకోవాలి

## ప్రభుత్వంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల వెంటే ఉన్నాం

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని, (జనంసాక్షి) :** మన కోసం అనునిత్యం సేవ చేసేవారినే మన నాయకులుగా ఎన్నుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో బాగంగా మంథని పట్టణంలోని 1వ వార్డు చైతన్యపురి కాలనీలో జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలురు) పోలింగ్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, ఆయన సతీమణి శైలజ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు వేయాలని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని అన్నారు. ఐదేండ్లకోసారి వచ్చే ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఆనాడు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ఈనాడు గొప్పగా అభివృద్ధి చెందిన మంథనిని చూసి ఓట్లు వేస్తారని ఆయన ఆశిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 13 స్థానాలను బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఆనాడు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఈనాడు ప్రతిపక్షంలో ఉన్నా అనునిత్యం ప్రజల వెంట ఉంటూ సేవలందిస్తున్న విషయాన్ని గమనించి మంథని ప్రజలు గొప్ప నిర్ణయం తీసుకుంటారని ఆయన ఈ సందర్బంగా తెలిపారు.



# రిటైర్డ్ జీఎం దంపతులను సన్మానించిన సర్పంచ్



**రామగిరి జనం సాక్షి :** ఆర్జీ–3 రిటైర్డ్ జీఎం నరేంద్ర సుధాకరరావు–అలివేణి దంపతులను బుధవారం రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఆయన ఇటీవలనే పదవి విరమణ పొందారు. ఆర్జీ–3 డివిజన్ కు, ప్రభావిత గ్రామాలకు ఆయన అనేక సేవలు చేసి అందరి మన్నలలు పొందారని వారు అన్నారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఫోటో ఫ్రేమ్ అందచేశారు. కాగా సర్పంచ్ గా నూతనంగా గెలిచినందుకు రిటైర్డ్ జీఎం దంపతులు నరేంద్ర సుధాకరరావు–అలివేణి లు సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు లను ఘనంగా సన్మానించి అభినందించారు.

## మోడేగం పాఠశాల యందు కిచెన్ గార్డెన్ ను పరిశీలించిన కాంప్లెక్స్ హెచ్‌ఎం



**సదా శివనగర్ ఫిబ్రవరి 11( జనం సాక్షి).**యూ.పి.ఎస్ మూడేగాం పాఠశాలను గౌరవ కల్వరాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి సార్ గారు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో అమలు అవుతున్నటువంటి ఎఫ్.ఎల్.ఎస్ విధానాన్ని పరిశీలిస్తూ మాక్ టెస్ట్ 1 మరియు మాక్ టెస్ట్ 2 యొక్క ప్రశ్నాపత్యాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో చర్చిస్తూ విద్యార్థుల యొక్క సామర్థ్యాలు అభివృద్ధి చెందయాన్ని తెలియజేయడం జరిగింది. ఈ పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి "కిచెన్ గార్డెన్" పరిశీలిస్తూ కిచెన్ గార్డెన్లో పండుతున్నటువంటి కూరగాయలు టమాటాలు, వంకాయలు మిర్చిలు, ఆకుకూరలు పరిశీలిస్తూ ఈ విధంగా సేంద్రియ ఎరువుల ద్వారా పండించినటువంటి కూరగాయలు మధ్యాహ్న భోజనంలో అందించాలని తెలియజేస్తూ ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్లో ఏర్పాటు చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్టియు ప్రెసిడెంట్ రాజిరెడ్డి గారు మరియు పాఠశాల ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు బాలకిషన్ మరియు ఉపాధ్యాయులు శ్రీదేవి రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఎం.పి.యూ.పి.ఎస్ మూడేగాం పాఠశాలను గౌరవ కల్వరాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి సార్ గారు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో అమలు అవుతున్నటువంటి ఎఫ్.ఎల్.ఎస్ విధానాన్ని పరిశీలిస్తూ మాక్ టెస్ట్ 1 మరియు మాక్ టెస్ట్ 2 యొక్క ప్రశ్నాపత్యాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో చర్చిస్తూ విద్యార్థుల యొక్క సామర్థ్యాలు అభివృద్ధి చెందయాన్ని తెలియజేయడం జరిగింది. ఈ పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి "కిచెన్ గార్డెన్" పరిశీలిస్తూ కిచెన్ గార్డెన్లో పండుతున్నటువంటి కూరగాయలు టమాటాలు, వంకాయలు మిర్చిలు, ఆకుకూరలు పరిశీలిస్తూ ఈ విధంగా సేంద్రియ ఎరువుల ద్వారా పండించినటువంటి కూరగాయలు మధ్యాహ్న భోజనంలో అందించాలని తెలియజేస్తూ ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్లో ఏర్పాటు చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్టియు ప్రెసిడెంట్ రాజిరెడ్డి గారు మరియు పాఠశాల ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు బాలకిషన్ మరియు ఉపాధ్యాయులు శ్రీదేవి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె

### కార్మిక సంఘాల పిలుపు

### బోయిన్ పల్లి లో సమ్మె పోస్టర్ విడుదల



బోయిన్ పల్లి ఫిబ్రవరి 11 (జనం సాక్షి)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం నిలోజ్‌పల్లి గ్రామంలో హమాలి కార్మికుల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మె పోస్టర్‌ను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 8 గంటల పని సమయాన్ని ఎత్తివేసి 12 గంటల పని విధానాన్ని తీసుకురావడం, సంఘం ఏర్పాటు హక్కు సమ్మె హక్కులను హరించడం, పని భద్రత, ప్రమాద బీమా వంటి హక్కులను కుదించడం వంటి చర్యలు కార్మికులకు మరణశాసనమని విమర్శించారు. సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులపై శ్రమ దోపిడీ పెంచే విధంగా లేబర్ కోడ్‌లు ఉన్నాయని ఆరోపించారు. బోయిన్పల్లి మండలంలో ఉపాధి హామీ కూలీలు, హమాలి కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ సిబ్బంది, బీడి మహిళా కార్మికులు, ఆశా వర్కర్లు, విద్యుత్ సంస్థ హెల్పర్లు, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు, యువత పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఫిబ్రవరి 12న ఉదయం 9 గంటలకు బోయిన్ పల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి గురజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు రామంచా అశోక్, హమాలి సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి శంకర్, అనుమల రవి, ఆవుల మల్లయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచ్ వివాహ దినోత్సవ వేడుకలు

**రామగిరి జనన సాక్షి:**రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు వివాహ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం రాత్రి రత్నాపూర్-రాంనగర్ తదితర ప్రాంతాలలో గ్రామ పెద్దలు, యువకులు కేక్ లు కట్ చేసి టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళిక-ప్రశాంత్, బీజేపీ అధ్యక్షులు కొండు లక్ష్మన్, వార్డ్ సభ్యులు కెక్కర్ల ఉషఅశోక్, జక్కుల పద్మచందన్, పబ్బ స్రవంతివెంకటేష్, ఒర్రె సురేష్, సందవేన కుమార్, మేకల రామచందర్, పబ్బ మొగిలి, ఇజ్జగిరి సంపత్, ఇజ్జగిరి రాజు, పీట్ల రవి, కొదురుపాక భీమయ్య, కొదురుపాక సాయి, పున్నం సమ్మయ్య, బాద్రపు కృష్ణమూర్తి, పానగంటి వీరేశం, పానగంటి ప్రశాంత్, మండల శంకర్, జక్కుల శ్రీనివాస్, కత్తి మహేష్, బాద్రపు కృష్ణకర్,కేశవేన మల్లేష్, ముక్కెర మోహన్, దాసరి గణేష్, ఓడనాల రఘుపతి, మేడగొండ మధుకర్, చిదురాల శివ, సింగరవేన రవి, రౌతు శివపటేల్, సింగ్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కప్ కామారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ ఫైనల్ విన్నర్ మాన్యశ్రీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (జనం సాక్షి)**సీఎం కప్ లో భాగంగా కామారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో కుమారి గందే మాన్యశ్రీ ప్రశాంత్ అద్భుత ప్రతిభని ప్రదర్శించి ప్రథమ విజేతగా నిలిచిందని, కామారెడ్డి జిల్లా సింగిల్స్ అండర్-19 బాలికల విభాగం, మిక్సడ్ డబుల్స్ విజేతగా రాష్ట్ర స్థాయి సీఎం కప్ కి ఎన్నికైందని కామారెడ్డి బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోచ్ సందీప్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీఆర్ స్కూల్ యాజమాన్య, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు జ్యోత్స్న ప్రశాంత్ తదితరులు అభినందనలు తెలిపారు.

## బీజేపీ కార్యకర్తలపై దాడులకు తెగబడిన ఓ ప్రదానపార్టీ నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (జనం సాక్షి)**మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి పట్టణం 9 వ వార్డులో వి ఆర్ కె జూనియర్ కళాశాల వద్ద దొంగ ఓటు వేయటానికి వచ్చిన వారిని అడ్డుకున్నందుకు బీజేపీ కార్యకర్తలపై ఓ ప్రధాన పార్టీ నాయకులు కొంత మంది ప్రత్యక్ష దాడి చేయటం జరిగింది. ఈదాడిలో ముగ్గురుబీజేపీకార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి.

## బోధన్‌లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్

### 68.64 శాతంగా నమోదు : తగ్గిన పోలీగ్ శాతం

### పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అబ్జర్వర్




**బోధన్, ఫిబ్రవరి 11 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. అయితే అధికారులు ఆశించిన మేరకు పోలింగ్ నమోదు కాకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతుందని చెప్పవచ్చు. పోలింగ్ కేంద్రాలను అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. పట్టణంలోని పలు వార్డులలో చిన్న చిన్న సంఘటనలు మిగతా మొత్తం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పలు వార్డులలో ఆయా పోలింగ్ కేంద్రాలలో వార్డు అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బోధన్ ఏసిపి శ్రీనివాస్, పట్టణ వెంకట నారాయణ, ఎస్సైలు, ప్రత్యేక పోలీసు బలగాలు గట్టి బందోబస్తును అందించారు. బోధన్ పట్టణంలో 69415 మంది ఓటర్లు ఉండగా నేడు కేవలం 42 వేల 867 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు



**పెద్దపల్లి,ఫిబ్రవరి 11(జనంసాక్షి) :** పెద్దపల్లి మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికల్లో భాగంగా బుధవారం పట్టణంలోని 36 వార్డుల్లో వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన ఎన్నికలు ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో, గట్టి బందోబస్తు మధ్య ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు సాయంత్రం5 గంటల వరకు కొనసాగాయి.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల ప్రకారం పెద్దపల్లి మున్సిపల్ మిషనరీ, ఎన్నికల అధికారి ఆకుల వెంకటేష్ నేతృత్వంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, సిఐ కె ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ బి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు మొబైల్ టీములు ప్రతి వార్డులలో తిరుగుతూ ఎన్నికలు సజావుగా సాగే విధంగా పర్యవేక్షించారు.పెద్దపల్లి పట్టణంలోని ప్రజలు నిశాంతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాయంత్రం 4 గంటల వరకు 64.5. శాతం నమోదు అయ్యాయి. 5 గంటల వరకు కొనసాగిన ప్రక్రియ అధికారులు ముగించుకొని డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్ కి చేరుకున్న ఎన్నికల సిబ్బంది.

## సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓటు వేసిన బ్యాలెట్ పేపర్ కేసు నమోదు చేసి విచారిస్తున్న పోలీసులు



**హుజురాబాద్ (జనంసాక్షి ):** హుజురాబాద్ పట్టణంలోని రెండవ వార్డ్ నాలుగవ పోలింగ్ బూత్(కాకతీయ స్కూల్) నుండి సోషల్ మీడియాలో ఓటు వేసిన బ్యాలెట్ పేపర్ వైరల్ అవుతుంది. మున్సిపల్ పరిధిలోని 2వ వార్డ్ లో ఆరుగురు అభ్యర్థులు నామినేషన్ వేయగా బీజేపీ అభ్యర్థి దున్నపోతుల ఎల్లమ్మ పోటీ చేస్తుంది. ఆమె తరపున ఓటు వేయాలని అభ్యర్థించిన సన్నిహితులు.. దీంతో ఓటు వేసిన పల్లపు సాయి బ్యాలెట్ పేపర్ అతని దగ్గర వ్యక్తి అయిన టి అశోక్ కు చూపించిన అనంతరం ఎన్నికల నిబంధనలు తెలవక సోషల్ మీడియాలో అతడు పెట్టడంతో అది వైరల్ గా మారింది. అయితే ఎన్నికల సంఘం పూర్తి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినప్పటికీ సెల్ ఫోన్ లు పోలింగ్ స్టేషన్ లోపలికి తీసుకెళ్ళవద్దన్న నిబంధనలు ఉన్న సెల్ ఫోన్ తో పోలింగ్ కేంద్రంలోకి ఎలా వెళ్ళింది అనేది అంతు చిక్కని ప్రశ్నగా మారింది. ఓటు వేసిన తర్వాత బ్యాలెట్ పేపర్ మడిచి అధికారుల ఎదురుగా బ్యాలెట్ బాక్స్ లో వేయాల్సి ఉండగా తన సెల్ ఫోన్ లో ఫోటో కొట్టుకొని బయటికి వచ్చే వరకు ఎవరు గమనించకపోవడం, దానిని సోషల్ మీడియాలో వైరల్ గా చేయడంపై.. ఎలా ఫోటో బయటకి వచ్చిందన్న కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. పోలింగ్ బూత్ అధికారి పిర్యాదు మేరకు చర్యలు తీసుకుంటామని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.